ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 5 సంపుటి : 01 - సంచిక 170 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ఆదివారం 22- 9 - 2024 వెల - 2
Digital Edition




మద్దిరాలపాడు గ్రామ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,

భారీగా హాజరైన ప్రజలు

దగాపడ్డ కుటుంబాలకు చేయూత

నిశిత పరిశీలన.. నిర్దిష్ట చర్యలు

'ఇది మంచి ప్రభుత్వం'ను ప్రజల కోసమే వినియోగించిన చంద్రబాబు

# జనంతో మమేకం

**కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అంటూ చేపట్టిన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. దగాపడ్డ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా నిర్వహించారు. ఎలాంటి హడావుడి లేకుండా గ్రామంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా పేదల ఇళ్లకు వెళ్లడం, వారితో మాట్లాడటం చేశారు. దీన్ని చూసి ప్రజాపాలన అంటే ఇది కదా అని జనం చర్చించుకోవడం కన్పించింది. కాగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల కోసం వినియోగించి అందరి మన్ననలను చంద్రబాబు పొందగలిగారు. నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో శుక్రవారం ఆయన నిర్వహించిన కార్యక్రమం అందుకు అద్దం పట్టింది.**

2లో

(ప్రజారిపబ్లిక్ న్యూస్ ఒంగోలు)

# జనసేనలోకి మరో వైసీపీ నేత..



జనసేనలోకి సీనియర్ నేతల చేరికలు జోరందుకున్నాయి. రోజుకో నేత జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలుస్తున్నారు. మొన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను భేటీ అయ్యారు. కొద్దిసేపటి క్రితమే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య కలిశారు. పార్టీలో చేరికపై సుదీర్ఘంగా చర్చించారు. ఆదివారం ఆయన జనసేన పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఆయనతోపాటు వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన గూటికి చేరనున్నారు. 2019 ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రోశయ్య.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరులోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

ఇప్పటికే జనసేనలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు ఉదయభాను, బాలినేని. ఆదివారం సామినేని ఉదయభాను జనసేనలో చేరుతుండగా.. అక్టోబర్ 4న ఒంగోలులో భారీ బహిరంగ సభ నిర్వహించి.. పవన్ సమక్షంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేరుతున్నట్లు తెలుస్తోంది. బాలినేనితో పాటు జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కూడా చేరతారని ఇప్పటికే శ్రీనివాసరెడ్డి చెప్పారు. జనసేనలోకి ఇంకా చాలామంది నేతలు చేరతారనే టాక్ నడుస్తోంది.

బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సామినేని ఉదయభాను వైసీపీని వీడటం పై మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. పార్టీ మారే వారి నైతికత దెబ్బతింటుంది తప్ప వైసీపీకి ఏం కాదన్నారు. అధికారం పోయాక జగన్ పద్ధతి నచ్చలేదని కొందరు అంటున్నారని, అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయం తెలియదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీని వీడిన వారికి రాజకీయ భవిష్యత్ ఉండదని అంబటి స్పష్టం చేశారు.

# హైడ్రాకు హై పవర్స్

# కేబినెట్ కీలక నిర్ణయం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన తెలంగాణ కేబినెట్ ఇందుకు సబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి హైడ్రాకు హై పవర్స్ ఇవ్వనున్న తెలిపారు. హైడ్రాకు చట్టబద్దత కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. చెరువులు సహా గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను సమర్ధవంతంగా తొలగించే లా హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పించారు. ఇక ఔటర్ రింగ్ రోడ్ లోపల 27 అర్బన్ , లోకల్ బాడీలున్నాయి. ఐతే 51 గ్రామ పంచాయతీయలను కోర్ అర్బన్‌లో విలీనం చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.చెరువుల పరిరక్షణలో భాగంగా భూ దురాక్రమణలకు కల్లెం వేసేలా హైడ్రా మరింత బలోపేతం కాబోతోంది. మిగతా శాఖల తరహాలోనే హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను కల్పించేలా నియమ నిబంధనలను సడలిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. %ఖీూ%,బఫర్ జోన్ లలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు హైడ్రాకు పూర్తి అధికారాలు కల్పించింది ప్రభుత్వం. హైడ్రా ఆపరేషన్స్ కోసం 150 మంది అధికారులు సహా 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కేటాయించామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

హైడ్రాకి చట్టబద్ధత కల్పించడం సహా , అలైన్ మెంట్ ఖరారు చేసేందుకు 12మందితో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది తెలంగాణ కేబినెట్. %హాదీజ% టన్నెల్ పనులకు 4వేల 637 కోట్లు మంజూరు చేస్తూ, రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఖరీఫ్ పంట నుంచి సన్న బియ్యంపై రూ. 500 బోనస్ ఇచ్చేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. హైడ్రా దూకుడుపై ఎవరేమన్నా.. చెరువులు, నాలాల పరిరక్షణే లక్ష్యమన్న ప్రభుత్వం..హైడ్రాకు విస్తృత అధికారాలను కల్పించాలని నిర్ణయించింది. మరి హైడ్రా దూకుడు మరెన్ని సంచలనాలకు తెర తీస్తుందో చూడాలి.

# అత్యాధునిక క్యాంటెక్ టెక్నాలజీని నంద్యాల రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేయండి



## కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు ఎంపీ బైరెడ్డి శబరి వినతి

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి, 21 సెప్టెంబర్, రిపబ్లిక్ న్యూస్. :** అత్యంత వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతం నుంచి రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సామాన్య రైలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, నంద్యాల రైల్వే స్టేషన్ లో సెంటర్ ఫర్ అడ్వాన్స్ డు మెయింటనెన్స్ టెక్నాలజీనీ ( అత్యాధునిక క్యాంటెక్ టెక్నాలజీ ) ఏర్పాటు చేయాలని ఢిల్లీలోని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు.




ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యంలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్ర రాజధానికి, ఉత్తరాంధ్రా, కోస్తాంధ్రా, దేశంలోని ఇతర ప్రాంతాలకు రాయలసీమ నుంచి సామాన్య రైలు ప్రయాణికులు వెళ్లేందుకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు.

కోస్తాంధ్రా, రాయలసీమ ప్రాంతాల మధ్య కేంద్రంగా ఉన్న నంద్యాల రైల్వే జంక్షన్ గుంటూరు, గుంతకల్లు, తిరుపతి వంటి ప్రధాన కోచింగ్ డిపోలలో ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంలో వ్యూహాత్మక ప్రాముఖ్యత నంద్యాల రైల్వే స్టేషన్ ఉందన్నారు. వివిధ రైలు సేవలను నంద్యాల వరకు పొడగించడం ద్వారా ఈ డిపో పై భారం చాలా వరకు తగ్గుతుందని వివరించారు. రాయలసీమ నుంచి అన్ని ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపడుతుందన్నారు. రైళ్ల ప్రాథమిక నిర్వాహన కోసం నంద్యాల రైల్వే జంక్షన్ లో లేదా సమీపంలోని 24 కోచ్ ల అత్యాధునిక క్యాంటెక్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రస్తుతం జరుగుతున్న గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్ పనులకు అనుగుణంగా ఉంటుందని కూడా ఆమె వివరించారు. రైలు మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచుతుందని, రాయలసీమ మొత్తం ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని, వెనుకబడ్డ మా ప్రాంతానికి ఈ ఆధునిక టెక్నాలజీ ఎంతో అవసరం అని కేంద్ర రైల్వే మంత్రికి నంద్యాల ఎంపీ శబరి వివరించారు.

# సీబీఐతో విచారణ చేయించాలి..

# గవర్నర్‌ను కోరిన వైఎస్ షర్మిల..



**అమరావతి, సెప్టెంబర్ 21:** కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. లడ్డూ వివాదంపై సీబీఐతో విచారణ చేయించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. తిరుమల లడ్డూ వివాదాన్ని రాజకీయంగా వాడుకోవడం కరెక్ట్ కాదన్నారు. కొనుగోలు చేసిన నెయ్యి ధర నైవేద్యానికి రూ. 1,600, లడ్డూ తయారీకి మాత్రం రూ. 320 మాత్రమే ఖర్చు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రూ. 320 నెయ్యికి టెండర్ ఎలా ఖరారు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారు సరఫరా చేస్తున్నది నూనె, నెయ్యి, క్రూడ్ ఆయిలా అనే ఇంగితం కూడా లేకుండా సరఫరాకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. అసలు తప్పంతా ఇక్కడే జరిగిందని అర్థమవుతోందన్నారు.

తప్పు జరిగిందని రిపోర్టులే చెబుతున్నాయి..

నివేదికల్లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా తప్పు జరిగిందనేది స్పష్టమవుతోందన్నారు వైఎస్ షర్మిల. జగన్ ప్రభుత్వంలో ఉన్న సరఫరాదారులు ఇచ్చిన శాంపిల్స్‌లో తప్పు జరిగినట్లు తేలిందన్నారు. జులై 23న ఈ విషయం వెలుగులోకి వస్తే.. చంద్రబాబు నాయుడు రెండు నెలల పాటు ప్రజలకు ఎందుకు చెప్పలేదని షర్మిల ప్రశ్నించారు. ఇది భక్తికి సంబంధించిన విషయం అని.. రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏ విచారణ జరిగినా అందులో రాజకీయ కోణం ఉంటుందని.. అందుకే గవర్నర్‌ను కలిసి సీబీఐ విచారణ చేయించాలని కోరామన్నారు షర్మిల.

రూ. 3 లక్షల కోట్ల ఆస్తులు ఉన్న టీటీడీ.. నెయ్యి విషయంలో ఎందుకు కక్కుర్తి పడిందో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చంద్రబాబు కూడా జులై 23వ తేదీన రిపోర్ట్ వస్తే.. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎందుకు బయట పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ వ్యవహారంపై విచారణ ఎందుకు చేయించలేదో కూడా ప్రజలకు సీఎం చంద్రబాబు వివరణ ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని.. రిపోర్ట్ తెప్పించుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సీఎం చంద్రబాబుకు టీటీడీ ఈవో నివేదిక..





**అమరావతి:** తిరుమల అంశంపై మంత్రులు, అధికారులతో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ సచివాలయంలో ఇవాళ(శనివారం) సమీక్ష నిర్వహించారు. లడ్డూ తయారీలో కల్తీ పదార్థాల వాడకం అంశంపై సీఎంకు టీటీడీ ఈవో శ్యామలరావు నివేదిక ఇచ్చారు. ఈవో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై సమావేశంలో సీఎం చంద్రబాబు చర్చించారు.

మరింత సమాచారాన్ని రేపు(ఆదివారం) టీటీడీ అధికారులు సీఎం చంద్రబాబుకు అందజేయనున్నారు. శ్రీవారి ఆలయ సంప్రోక్షణ విషయంలో వచ్చిన సూచనలను ఈవో వివరించారు.

2లో

## సీఎం చంద్రబాబుకు టీటీడీ ఈవో నివేదిక..

నేడు ఆగమ సలహాదారులు, అర్చకులతో నిర్వహించిన సమావేశంలో వచ్చిన సూచనల గురించి తెలిపారు.మరింత విస్తృత సంప్రదింపుల తర్వాత సంప్రోక్షణ కార్యక్రమాన్ని

నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుమల పవిత్ర కాపాడే విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి దేశంలో, ప్రపంచంలో కోట్లాది మంది భక్తులు ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వేంకటేశ్వర స్వామిని అందరూ మొక్కు తారని చెప్పారు. మూడు రోజుల నుంచి తనకు నిద్ర పట్టడం లేదని అన్నారు. ఆ పవిత్ర వెంకటేశ్వర స్వామి లడ్డూల్లో జంతువుల కొవ్వు కలిపారని తెలిసినప్పటి నుంచి ఎంతో మంది భక్తులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. దానిని చంద్రబాబు నాయుడు బయటపెడితే వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ నేతలు దేవుడిని కూడా వదల్లేదు..

చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారని అన్నారు. జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి 320 రూపాయలకు కిలో నెయ్యి ఎక్కడైనా దొరుకుతుందా...? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. నార్మల్ క్వాలిటీ నెయ్యి కావాలన్నా మినిమం రూ. 800 అవుతుందని అన్నారు. అలాంటిది 320 రూపాయలకు నెయ్యి కొని పవిత్ర వెంకటేశ్వర స్వామి లడ్డూలు తయారు చేస్తారా అని నిలదీశారు. ఆ నెయ్యిని టెస్ట్ చేయిస్తే జంతువుల కొవ్వు ఉంది అని తేలిందన్నారు. అయినా ఇష్టం వచ్చినట్లు వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి మొత్తం వ్యవస్థలను నాశనం చేశారని ధ్వజమెత్తారు. చివరకు దేవుడిని కూడా వదల్లేదని చెప్పారు. ఇవన్నీ తలుచుకుంటే భయమేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## సాగునీటి పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు

**రావణాపల్లి గండిని పరిశీలిస్తున్న అధికారులు**

**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాజెక్టులు**

**82 మైనర్ ఇరిగేషన్ పనులకు రూ.26 కోట్లు**

**మేజర్ ఇరిగేషన్ పనులకు రూ.2.63 కోట్లతో అంచనాలు**



**నర్సీపట్నం, సెప్టెంబరు 21:** ఈ నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నర్సీపట్నం డివిజన్‌లో చెరువులు, చిన్న రిజర్వాయర్లు, గ్రోయిన్లు, తదితర 82 మైనర్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించి తాత్కాలిక మరమ్మతులకు రూ.2.28 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. శాశ్వత పరిష్కారానికి రూ.26 కోట్లు అవుతుందని ప్రతిపాదించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు తాండవ కాలువ 32 చోట్ల దెబ్బతిన్నట్టు గుర్తించారు. ఉదాహరణకు తాండవ కుడికాలువ 1.4 కిలోమీటరు వద్ద మట్టి జారిపోయింది. ఎడమ కాలువకు 2.4 కిలోమీటరు వద్ద గండి పడింది. తాండవ ప్రాజెక్టు పరిధిలో 32 పనుల తాత్కాలిక మరమ్మతులకు రూ.7.5 లక్షలు, శాశ్వత పరిష్కారానికి రూ.2.63 కోట్లు అవుతుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని డీఈఈ బి.గుంపస్వామినాయుడు తెలిపారు.

## పల్లె దవాఖానాలో మెరుగైన సేవలు

**- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**- పల్లె దవాఖానా, ప్రాథమిక పాఠశాల తనిఖీ**



**ఊట్కూర్, సెప్టెంబరు 21 :** గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూర్ పల్లె దవాఖాన, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖా నాలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీతో పాటు మౌలిక వసతులు ఎలా ఉన్నాయని అడిగారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద, వైద్య రంగానికి అధిక ప్రా ధాన్యం ఇస్తుందన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్ర మత్తంగా ఉండాలన్నారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. గణితంపై విద్యార్థులు ప ట్టు సాధించాలన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా అన్నారు. కాంగ్రెస్ నాయకులు సంవృద్ధి, గోవిందురాజు పాల్గొన్నారు.

## దారి దోపిడీ ముఠా గుట్టు రట్టు

**ఒకటిన్నర కిలో గంజాయి స్వాధీనం**

**ఎనిమిది మంది యువకుల అరెస్టు**



**కమలాపురం రూరల్, సెప్టెంబరు 21:** దారికాచి దోపిడీ చేస్తు న్న ముఠా గుట్టును కమలాపురం పోలీసులు రట్టు చేశారని కడప ఇన్‌చార్జ్ డీఎస్పీ రమాకాంత్ తెలిపారు. పోలీసుస్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ముఖ్యమై న రహదారుల్లో ప్రయాణించే లారీలను ఆపి డ్రైవర్లను కొట్టి కత్తులతో బెదిరించి డబ్బు, సెల్‌ఫోన్లను లాక్కునిపోయే గ్యాం గ్‌ను ఎస్పీ ఆదేశాల మేరకు స్వీయ పర్యవేక్షణలో పట్టుకున్నారని తెలిపారు. గంగవరం ఆర్చి వద్ద వినోద్‌కుమార్, సాయిప్రశాంత్, ఉదయ్‌కుమార్ ఉన్నట్లు అందిన సమాచారంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కడప సీసీఎస్ సీఐ భాస్కర్‌రెడ్డి, కమలాపురం సీఐ రోషన్, ఎస్ఐ ప్రతాపరెడ్డి, వల్లూరు ఎస్ఐ సంజీవరాయుడు తమ సిబ్బంది శనివారం ఉదయం 9గంటలకు వారిని పట్టుకుని పోలీసుస్టేషన్‌కు తరలించి క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. చాపాడు మండలం పల్లవోలు వాసి వినోద్‌కుమార్ చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించడం కోసం చాపాడు మండలంలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదివే గుజ్జుల సాయి ప్రశాంత్, ఉదయ్‌కిరణ్, మురళీధర్, ఆదికేశవరెడ్డి, వెంకటసుబ్బయ్య, నరహరితో పరిచయం చేసుకున్నాడు.

# జనంతో మమేకం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఆరు రోజులు గ్రామాలకు వెళ్లి 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. అందులోభాగంగా ఆయన తొలిరోజు కార్యక్రమాన్ని మద్దిరాలపాడు గ్రామంలో నిర్వహించి ప్రభుత్వం ప్రజాసేవకే పరిమితమన్న సంకేతాన్ని ఇవ్వగలిగారు. రమారమి రెండున్నర గంటలపాటు ఆయన ఆ గ్రామంలో గడిపారు. ఊకదంపుడు ఉపన్యాసాలకు పరిమితం కాకుండా ప్రజలతో మమేకమయ్యారు. గతంలో జగన్ ముఖ్యమంత్రి హోదాలో వచ్చినప్పుడు అధికారులు, పోలీసులు చేసే హడావుడి, ఆర్భాటాలు ఈ కార్యక్రమంలో మచ్చుకు కూడా కనిపించలేదు. గ్రామంలోని కొన్ని గృహాలకు వెళ్లిన చంద్రబాబు వారి సమస్యలు తెలుసుకోవడంతోపాటు గ్రామసభలో కూడా ప్రజలను పిలిచి మాట్లాడించి వారి పొగడ్తలకు పొంగిపోకుండా వారు తన దృష్టికి తెచ్చిన సమస్యలపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. అప్పటికప్పుడు కొన్ని ప్రజోపకర నిర్ణయాలు తీసుకున్నారు.

**పేద కుటుంబాలకు చేయూత**

మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో హెలికాప్టర్‌లో వచ్చిన చంద్రబాబు వెంటనే మద్దిరాలపాడు గ్రామంలోకి ప్రవేశించారు. తొలుత సభ వద్దకు వెళ్లకుండా కొందరు ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా రెండు కుటుంబాల వారు చెప్పిన సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ప్రత్యేకించి ఒక కుటుంబం వారు గత ప్రభుత్వంలో దగాపడిన విషయాన్ని గుర్తించి అప్పటికప్పుడు ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన ఆర్థిక సహకారాన్ని కూడా అందించే ఏర్పాటు చేశారు. తొలుత ఆయన ముస్లింల ఇంటికి వెళ్లారు. ఇంటిలోని గృహిణి షేక్ బీబీసార తాను కూలి పనులకు వెళ్తానని, తన భర్త బేల్దారి పనులకు వెళ్తాడని చెప్పింది. వెంటనే చంద్రబాబు వారి పిల్లల గురించి వాకబు చేశారు. తన కుమార్తె రజియాబేగం 10వ తరగతి వరకూ చదువుకుందని, ఆర్థిక స్తోమత లేక చదువు ఆపేసి తనతో కూలి పనులకు తీసుకెళ్తున్నట్లు తెలిపింది. కుమారుడు కరిముల్లా 9వ తరగతి వరకూ చదువుకున్నాడని, అతను చదువు ఆపించి మెకానిక్‌గా పనికి పంపుతున్నట్లు వివరించింది. ఆశ్చర్చపోయిన చంద్రబాబు పిల్లల్నిఉద్దేశించి మీకు చదువుకునే ఉద్దేశం లేదా అని ప్రశ్నించారు. వారు చదువుకోవాలన్న ఆసక్తిని చంపుకొని కూలి పనులకు వెళు తున్నామని చెప్పారు. ఎందుకు వారిని చదివించడం లేదని బీబీసారను అడగ్గా.. గతంలో టీడీపీ ప్రభుత్వంలో 2017-18లో తమకు ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టామని, మీరు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బుల్లో రెండు బిల్లులు ఇచ్చారని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వంలో తమకు ఒక్క రూపాయి కూడా రాలేదని, ఆ ఇంటి కోసం అప్పు చేయాల్సి వచ్చిందని చెబుతూ కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబాన్ని ఈదుకుంటూ అప్పు తీర్చుకునేందుకు పిల్లలను కూలి పనులకు పంపక తప్పలేదని వివరించారు. తర్వాత ఆమెను గ్రామసభకు పిలిపించారు. గృహ నిర్మాణానికి సంబంధించి ఇంకా వారికి రావాల్సిన రూ.65,150లను ఈరోజే ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే వారి పిల్లలిద్దరినీ చదివించే బాధ్యత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వెంటనే వారిని పాఠశాలలో చేర్చాలని ఆదేశించారు. వారి పాప రజియాబేగం రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకోవాలనుకుంటే అవసరమైన ఏర్పాటు చేయాలని సభలో ఉన్న విద్యుత్‌శాఖ మంత్రి రవికుమార్‌కు సూచించారు. ఆ తర్వాత బీబీసార మైక్ తీసుకొని సీఎం ఇచ్చిన చేయూతకు హర్షం వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇంటి నిర్మాణానికి రావాల్సిన నిధులు ఆగిపోగా మళ్లీ మీరు వస్తే మా కల నెరవేరుతుందని ఆశించామన్నారు. తమ కల మరింత స్థాయిలో నిజం కావటంతో మాటలు రావడం లేదన్నారు. మీకు రుణపడి ఉంటామని మళ్లీమళ్లీ మీరే సీఎం కావాలంటూ కన్నీరు పెట్టుకుంటూ మాట్లాడారు.

**అందరికీ ఇళ్లు మంజూరు**

బీబీసార ఇంటి తర్వాత ముఖ్యమంత్రి కల్లుగీత కార్మికుడు ఆలుదాసు శ్రీను ఇంటికి వెళ్లారు. నిరుపేద అయిన తమకు అన్ని అర్హతలు ఉన్నా గత ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేయలేదని వారు చెప్పారు. అందరి చుట్టూ తిరిగినా పని జరగలేదని వివరించారు. పైగా తాము వాళ్ల పార్టీ కాదనే నెపంతో పక్కన పెట్టారని చెప్పారు. వాళ్లకు వెంటనే ఇంటిని మంజూరుచేయడంతోపాటు కొత్త మద్యం పాలసీలో భాగంగా ఏర్పాటు చేసే దుకాణంలో ఒకటి వారికి కేటాయించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అలాగే గ్రామంలో ఇళ్లులేని వారు సుమారు 200 కుటుంబాలు ఉన్నాయని అధికారులు ఇచ్చిన నివేదికను పరిశీలించి అందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

**వెంటనే ట్రై సైకిల్ ఇవ్వండి**

గ్రామసభలో తనకు ఎదురుగా ప్రజల్లో ఉన్న ఒక దివ్యాంగుడిని చూసి అతడి సమస్యలను చంద్రబాబు అడిగారు. ఆయన ట్రై సైకిల్ కూడా లేని విషయాన్ని చెప్పగానే వెంటనే ఇవ్వాలని అధికారులను ఆదేశించారు దివ్యాంగుడినైనప్పటికీ పింఛన్ రాని విషయాన్ని సీఎం దృష్టికి ఆయన తీసుకెళ్లగా నిబంధనలకు అనుగుణంగా పింఛన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఆ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వ డాక్టర్లను హెచ్చరిస్తూ గతంలో తప్పుడు సదరమ్ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయం బయటకు వచ్చిందని, భవిష్యత్తులో అలాంటి పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సర్పంచ్ ఆవేదన.. బాబు స్పందన**

గ్రామ సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ స్వర్ణ అనురాధ మాట్లాడుతూ తాను ఎంసీఏ చదువుకు న్నానని, గ్రామాభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో అనేక ప్రయత్నాలు చేశానన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యపై సంబంధిత అధికారుల చుట్టూ తిరిగానని వివరించారు. ఎవ్వరూ సానుకూలంగా స్పందించకపోగా తాను తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్‌నంటూ తన ప్రతిపాదనలను తోసిపుచ్చారని భావోద్వేగంతో వివరించారు. ఈ ప్రభుత్వం తమకు న్యాయం చేయకపోతే తాను పదవిలో ఉండీ వ్యర్థం అన్నట్లు మాట్లాడారు. దీనిపై స్పందించిన సీఎం.. 'మీరు నిరాశ పడకండి. మన ప్రభుత్వం అంతా మంచే చేస్తుంది. ఇది మంచి ప్రభుత్వం' అంటూ అనేక గ్రామ సమస్యల పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. సర్పంచ్ అనురాధ మరింత ఉత్సాహంగా పనిచేసే విధంగా ప్రోత్సహించి సభికుల మన్ననలు అందుకున్నారు.

**హంగూ ఆర్భాటం లేకుండా..**

ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటన సందర్భంగా కానీ, గ్రామసభ సందర్భంగా కానీ పోలీసుల అడ్డంకులు, నాయకులు, ప్రజాప్రతినిదుల ఆర్భాటాలు కనిపించలేదు. అధికారులు ఎంపిక చేసిన వారి ప్రసంగాలకే పరిమితం కాకుండా సభకు వచ్చిన వారిని కొందరిని పిలిచి మాట్లాడించి మా ప్రభుత్వం మీకోసం ఉంది. నిర్భయంగా ముందుకు వచ్చి పనులు చేయించుకోండి అంటూ కార్యక్రమాన్ని నిర్వహించి యావత్తు గ్రామ ప్రజల మన్ననలు పొందగలిగారు.

## గంజాయి రవాణాకు అడ్డుకట్ట

**ఎం.దీపిక, అనకాపల్లి జిల్లా ఎస్పీ**

**నిరంతరాయంగా తనిఖీలు**

**మహిళల రక్షణకు ఉమెన్ సేఫ్టీ సెల్ ఏర్పాటు**

**సైబర్ నేరాలపై లఘు చిత్రాలతో అవగాహన**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు**

'**(అనకాపల్లి-** 'జిల్లా పరిధిలో ఎక్కడా గంజాయి సాగు జరగకపోయినా ఇతర ప్రాంతాల నుంచి జిల్లా మీదుగానే రవాణా జరుగుతోందని గుర్తించాం. నిషేధిత గంజాయి రవాణాను అడ్డుకొనేందుకు ప్రత్యేక నిఘా పెట్టాం. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతాం. మహిళల రక్షణ కోసం ఇప్పటికే ఉమెన్ సేఫ్టీ సెల్‌ను ఏర్పాటు చేశాం. చోరీలు, రోడ్డు ప్రమాదాలను అదుపు చేయడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నాం' అని ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను వెల్లడించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

**గంజాయి రవాణాకు చెక్ పెడతాం**

జిల్లాను అడ్డాగా చేసుకొని కొందరు గత కొన్నేళ్లుగా గంజాయి రవాణా చేస్తున్నట్టు గుర్తించాం. రవాణాదారులకు చెక్ పెట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. కృష్ణాదేవిపేట, గొలుగొండ, వి.మాడుగుల, దేవరాపల్లి మండలాల్లో 24 గంటలూ నిరంతరాయంగా తనిఖీలు జరిగేలా నాలుగు చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. వీటితో పాటు 22 డైనమిక్ చెకింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐ, ఎస్ఐల నేతృత్వంలో ఈ డైనమిక్ చెకింగ్ బృందాలు గంజాయి రవాణా జరుగుతున్నట్టు అనుమానం ఉంటే ఆకస్మిక తనిఖీలు చేస్తాయి. నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి వంటివి కొన్ని పార్సిల్, కొరియర్ సర్వీసు సంస్థల ద్వారా జరుగుతున్నట్టు సమాచారం ఉంది. ఈ మేరకు ట్రాన్స్‌పోర్టు ఆఫీసుల్లో తనిఖీలు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కమిటీల నియామకాలు జరిగాయి. కమిటీల ద్వారా గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్ వినియోగం వల్ల ఎదురయ్యే నష్టాలపై అవగాహన కల్పిస్తాం. జిల్లాలో గతంలో గంజాయి రవాణా కేసులతో సంబంధాలున్న పాత నేరస్థులు 400 మందికి పైగా ఉన్నారు. వారందరి కదలికలపై నిఘా పెట్టాం. వారిపై కొత్తగా షీట్‌లు ఓపెన్ చేసి విచారణ జరుపుతున్నాం. గంజాయి కేసుల్లో పట్టుబడుతున్న చిన్న ట్రాన్స్‌పోర్టు యాజమాన్యాలపై కేసులు పెట్టడమే కాకుండా రవాణాతో సంబంధాలున్న మూలాలను వెతికి తీసేందుకు వివరాలు సేకరిస్తున్నాం. ఇప్పటికే గంజాయి రవాణా కేసులతో సంబంధాలు ఉండి తప్పించు కొని తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నాం.

**ఉమెన్ సేఫ్టీ సెల్ ఏర్పాటు**

మహిళల రక్షణకు అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌కు అనుసంధానంగా ఉమెన్ సేఫ్టీ సెల్‌ను ఏర్పాటు చేశాం. స్కూళు ,, కళాశాలలు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో పోక్సో యాక్టు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, గృహహింస తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం.

**సైబర్ నేరాలపై దృష్టి**

జిల్లాలో సైబర్ నేరాలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు త్వరలో లఘు చిత్రాలను రూపొందించి విడుదల చేస్తాం. వాట్సాప్ గ్రూపుల్లో వీటిని పోస్టు చేస్తాం. జిల్లాలో సైబర్ నేరాల కారణంగా ఇప్పటికే రూ.2 కోట్ల వరకు వేర్వేరు కేసుల్లో బాధితులు నష్టపోయారు. సైబర్ మోసం జరిగిన వెంటనే బాధితులు 1930 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.



**పోలీస్ స్టేషన్లలో ఫ్రంట్ ఆఫీసులు**

ప్రతి పోలీస్ స్టేషన్‌లో వివిధ సమస్యలపై వచ్చే వారి నుంచి ఫిర్యాదుల స్వీకరణకు ఫ్రంట్ ఆఫీసులు నిర్వహించాలని ఆదేశించాం. స్టేషన్‌కు అందుతున్న ప్రతి ఫిర్యాదుకు జవాబుదారీ తనం ఉండేలా చర్యలు చేపట్టాం. సివిల్ కేసుల్లో పోలీసులు తలదూర్చకుండా ఫిర్యాదులను చట్ట పరిధిలో మాత్రమే పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. ప్రతి స్టేషన్ పరి?ధిలో రెండు నైట్ బీట్ బృందాలు పని చేస్తున్నాయి. గ్రామాల్లో మద్యం బెల్ట్ దుకాణాలు, దాబాలు, ఆరుబయట మద్యం విక్రయాలపై ప్రత్యేక ని?ఘా కొనసాగుతోంది.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు**

జిల్లాలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాం. 24 బ్లాక్ స్పాట్‌లను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బ్లింకింగ్ లైట్‌లను ఏర్పాటు చేయాలని హైవే అథారిటీ అధికారులను కోరాం. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు బుక్ చేయడం ద్వారా ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాం.

## ప్రైవేట్ వ్యక్తుల పేరిట ప్రభుత్వ భూమి

**జగదీష్ ప్రైవేట్ వ్యక్తుల పేరిట నమోదు**

**చేసిన ప్రభుత్వ భూమి ఇదే**

**ధరణి ఆపరేటర్ భూఅక్రమాలు**

**36.23 ఎకరాల ప్రభుత్వ భూమి**

**బదలాయింపు**

**మొత్తం భూమి విలువ రూ.18 కోట్లపైనే**

**తల్లి, చెల్లి, కుటుంబ సభ్యుల పేరిట**

**ఆనలైనలో నమోదు**

**మరింత విచారణకు కలెక్టర్ ఆదేశం**

**హుజూర్‌నగర్, సెప్టెంబరు 21 :** రెవెన్యూ ఉన్నతాధికారుల అండదండలతో ధరణి ఆపరేటర్ అక్రమాలకు పాల్పడ్డాడు. ఏకంగా ప్రభుత్వ భూములను తన కుటుంబ సభ్యుల పేరు ధరణి రికార్డుల్లో నమోదు చేయించారు. డిజిటల్ పాస్‌పుస్తకాలు పొంది మూడేళ్లుగా రైతుబంధు పొందుతున్నాడు. ఎకరం, రెండు ఎకరాలు కాదు ఏకంగా 36 ఎకరాల పైనే ధరణిలో చేర్చి పట్టాదార్ పాస్‌పుస్తకాలు పొందడం గమనార్హం. మొత్తం భూమి విలువ రూ.18 కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. ప్రస్తుతం ధరణి ఆపరేటర్‌ను రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు విచారిస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో ధరణి పోర్టల్‌లో చోటుచేసుకున్న అక్రమాలు చర్చనీయాంశంగా మారాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఒక రెవెన్యూ అధికారిపై భూమార్పిడికి సంబంధించి జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్న సమయంలో హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలో జరిగిన అక్రమ భూమి పట్టా మార్పిడి వివరాలు వెల్లడించినట్లు తెలిసింది. తానొక్కడినే తప్పు చేయలేదని,

ఇలాంటి తప్పులు హుజూర్‌నగర్ మండలంలో చాలా జరిగాయని చెప్పినట్లు సమాచారం. దీంతో ?ధరణి ఆపరేటర్ భూదందా వ్యవహారం వెలుగుచూసినట్లు తెలుస్తోంది. అయితే వెలుగుచూసింది గోరంత కాగా ఇంకా కొండంత ఉందని రెవెన్యూ వర్గాలే పేర్కొంటున్నాయి.



## ఏవోబీలో మందుపాతర స్వాధీనం



**గంపకొండ అటవీ ప్రాంతంలో**

**బీఎస్‌ఎఫ్ బలగాలు వెలికి**

**తీసిన మందుపాతర**

**సీలేరు, సెప్టెంబరు 21 :** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని గంపకొండ అటవీ ప్రాంతంలో పోలీసులనే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన మందుపాతరను శనివారం ఒడిశా పోలీసులు వెలికి తీశారు. వివరాలిలా ఉన్నాయి.

ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా కలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో బోడిగెట్టకు చెందిన బీఎస్‌ఎఫ్ బలగాలు మావోయిస్టుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గంపకొండ అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గంపకొండ కెనాల్ వంతెన వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతరను పోలీసు బలగాలు గుర్తించాయి.

దీంతో మందుపాతరను నిర్వీర్యం చేసిన అనంతరం, డిటోనేటర్, 30 మీటర్ల వైర్‌లను స్వాధీనం చేసుకున్నట్టు ఒడిశా పోలీసులు తెలిపారు. ఏవోబీలో మావోయిస్టులు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# వ్యవసాయంలో సేంద్రియ ఎరువులు వాటి ప్రాముఖ్యత

**నేల సారవంతం సేంద్రియ ఎరువులతోనే సాధ్యం**

**వినూత్న అగ్రోటెక్ ఎల్ఎల్ పి ఎరువులపై రైతులకు అవగాహన**



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ప్రస్తుత వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు.

శనివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని చింతకుంట గ్రామంలో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి సంత ఆధ్వర్యంలో వ్యవసాయంలో సేంద్రియ ఎరువులు వాటి ప్రాముఖ్యత సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలు, సూచనలపై రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్ తో పాటు యస్ ఓ, మస్తాన్, ఎఫ్ ఎ, దస్తగిరితదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో వారు నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరుగుతుందన్నారు. వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవులు పై పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు. తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకొని భూమికి ఉన్న సహజ గుణాలు మరియు భూ ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీనిస్తుందన్నారు. తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుతుందన్నారు.

"వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు.సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు.

సేంద్రియ జీవన ఎరువులైన



"యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్,జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్ 6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ (కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు అధిక దిగుబడులు ఇవ్వడంతో పాటు ఎక్కువ లాభాలు రైతులు పొందుతారన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి ఖోఖో పోటిల్లో క్రీడాకారుని టీవీ.శిరీష ఎన్నిక



**వెలుగోడు, సెప్టెంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** ఇటీవల జె.పంగలూరు, బాపట్ల జిల్లాలో జరిగినటువంటి 34వ జాతీయస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎన్నికైన టీవీ శిరీషకు శనివారం హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆర్థిక సహాయం కూడా చేసారు. ఈమె ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున జార?ండ్‌లో జరగబోయే జాతీయ స్థాయి ఖోఖో పోటిల్లో పాల్గొననున్నారు.

# నీట్ లో మంచి ర్యాంకుతో ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ఆణిముత్యం అబ్దుల్ కరీం ..



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణములోని బృందావనం కాలనీ సమీపంలో నివాసముంటున్న ప్రజాశక్తి దినపత్రిక సీనియర్ రిపోర్టర్, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్ కుమారుడు అయిన ముల్లా అబ్దుల్ కరీం ఎం.బి.బి.ఎస్ లో సీటు సాధించాడు. ఈ సంవత్సరం జరిగిన నీట్ పరీక్ష ఫలితాలలో 579 మార్కులు సాధించి ఏ కేటగిరీలో అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటును సాధించాడు. మంచి మెరిట్ స్టూడెంట్ అయిన అబ్దుల్ కరీం అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటును సాధించడంతో తల్లిదండ్రులతో పాటు జర్నలిస్టులు, పలువురు అబ్దుల్ కరీం కు శుభాకాంక్షలు తెలిపారు.

# మాతృత్వం కోసం పరితపించిన తల్లికి అరుదైన కాన్పు!

## ఆళ్లగడ్డ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్లో మరో అద్భుతం..



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ లో ఒక అరుదైన కాన్పు చేశారు... హాస్పిటల్లోని వైద్య బృందం...

డెలివరీ అనంతరం ఆ మాతృమూర్తి చక్కని మగ బిడ్డకు జన్మనిచ్చింది...

వివరాలలోకి వెళితే...

ప్రతి వెయ్యి మందిలో ఒకరు అరుదైన తలసేమియా అనే జన్యుపరమైన రక్త రుగ్మతతో బాధపడుతుంటారని వైద్యులు తెలిపారు. జన్యుపరంగా(జెనిటిక్ )వచ్చే డిజార్డర్ తో ఈ తలసేమియా రుగ్మత అనేది అతి సంక్లిష్టమైన స్థితిగా పేర్కొంటారు.

**ఇదే కోవలో పుట్టుక నుండే**

తలసేమియా వ్యాధి క్యారియర్ అయిన లక్ష్మీ ప్రసన్న అనే మహిళ కు రెండు అబార్షన్లు జరిగిన అనంతరం డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో మొదటి నెల నుండి 9వ నెల వరకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ శుక్రవారం రాత్రి నార్మల్ డెలివరీ గా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.

డాక్టర్ మాధురి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ హనీషా లతో కూడిన వైద్య బృందం అతి సంక్లిష్టమైన డెలివరీని చాలెంజింగ్ గా తీసుకొని లక్ష్మీ ప్రసన్న అనే మహిళకు ఈరోజు డెలివరీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి, డాక్టర్ హనీషా ,డాక్టర్ యశ్వంత్ రెడ్డి లు శుక్రవారం రాత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్, మెడికల్ కళాశాలల్లో మాత్రమే ఇలాంటి అరుదైన కేసులకు వైద్య చికిత్సలు ఉంటాయన్నారు. కాగా తమ ఆసుపత్రిలో కూడా కార్పొరేట్ హాస్పిటల్స్ కు ఏమాత్రం తీసుకొని తరహాలో తల సేమియా వ్యాధిగ్రస్తురాలికి పుట్టే శిశు



వుకు ఎలాంటి జన్యుపరమైన రుగ్మతలు కలగకుండా మొదటి నెల నుంచి డెలివరీ వరకు చక్కని కేర్ తీసుకొని ఈరోజు ఎలాంటి కాంప్లికేషన్స్ లేకుండా డెలివరీ చేశామని చేయడం జరిగిందని ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గత మూడు రోజుల క్రితం తమ ఆసుపత్రిలోనే ముగ్గురు శిశువులకు ఒక తల్లి జన్మనివ్వడం జరిగిందని.. అది కూడా నార్మల్ గా డెలివరీగా నే జరిగిందనీ డాక్టర్ హనీషా తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ నరసింహారెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, కంటి వైద్య నిపుణురాలు డా .చంద్రిక, ప్రముఖ ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ టీ.ఎన్ లక్ష్మిరెడ్డి డాక్టర్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై మహిళలకు అవగాహన




**రుద్రవరం, ప్రజా రిపబ్లిక్ న్యూస్** స్థానిక వెలుగు కార్యాలయంలో సెర్ప్ , చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా శనివారం ఎయిడ్స్ పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిఎం కల్పలత వెలుగు సిబ్బంది పొదుపు మహిళలు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అంగన్వాడి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై ఏపీఎం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మహిళలకు వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష శుభరాదని తోటి వారితో కలిసిమెలిసి సమాజంలో జీవించేలా వారికి సహకరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# నాయకులు ,కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు సెప్టెంబర్ 21 ప్రజా రిపబ్లిక్ న్యూస్** మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నాయకులు కార్యకర్తలతో సమావేశంఅయ్యారు.సమావేశం అనంతరం ఇటీవల వెలుగోడు పట్టణానికి చెందిన పాన్ మాలిక్ తండ్రి గౌడ బషీర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించారు .ఈయన వెంట మండల నాయకు లు అం బాల ప్రభాకర్ రెడ్డి ,వం గా వంగాల నాగేశ్వర్ రెడ్డి, ఇలియాస్ ఖాన్, షంషీర్ అలీ ,తెలుగు రమణ, మహమ్మద్ ఇక్బాల్ ,మహమ్మద్ ఖాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ యువ విభాగం సేవా కార్యక్రమం

## స్వయం ఉపాధి కోసం తోపుడు బండి విరాళం

**నంద్యాల సెప్టెంబర్ 21 ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల లయన్స్ క్లబ్ లో ఉన్న యువ సభ్యుల విరాళాలతో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు.

తోపుడు బండి పై పిల్లల రెడీమేడ్ దుస్తులు అమ్ముకుని ఉపాధి పొందుతున్న రాజు అనే నిరుపేద తోపుడు బండి పాడవడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నది గమనించి లయన్స్ క్లబ్ యువజన సభ్యులు 22వేల రూపాయల విలువ చేసే తోపుడు బండిని అందజేశారు.

స్థానిక పప్పుల బట్టి బజారు లో ఉన్న మహాలక్ష్మి సైకిల్ మార్ట్ దగ్గర జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు, జిల్లా చైర్మన్ బవిరిశెట్టి శ్రీకాంత్, తోపుడు బండి కొనుగోలుకు విరాళాలు అందజేసిన లయన్స్ క్లబ్ యువజన సభ్యులు కూరాప్రసాద్, ఆరవేటి రఘు, కసెట్టి చంద్రశేఖర్, రాజ్ పవన్, సాయి మనోజ్, దంత వైద్యులు శ్రవణ్, ఆడిటర్



భరత్, మహాలక్ష్మి సైకిల్ మార్ట్ పవన్, సుహాస్ రాఘవ, సందీప్, గెలివి కిషోర్, సిమెంట్ పవన్,రత్న కుమార్,ఉపేంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ , భవనాసి నాగ మహేష్, నిజాముద్దీన్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ యువజన సభ్యులు సంయుక్తంగా తమ స్వంత విరాళాలతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని, సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత



**ప్రజా రిపబ్లిక్ న్యూస్** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో మధుసూదనరెడ్డి తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామైక్య సంఘాల సభ్యులు పొదుపు సంఘాల సభ్యులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించి ఇది ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన రుద్రవరంలో ఎంపీడీవో మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది గ్రామైక్య సంఘాల సభ్యులు పొదుపు సంఘాల మహిళలు ప్లకార్డులు పట్టుకుని ఇంటి వద్దకు వచ్చిన చెత్త బండిలో మాత్రమే చెత్త వెయ్యాలని, భోజనం చేసే ముందు చేసిన తర్వాత అలాగే మలవిసర్జన చేసిన తర్వాత ఎటువంటి పరిస్థితుల్లోనైనా సబ్బుతో చేతులు శుభ్రపరుచుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి వాటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా మన చుట్టూ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంటూ పరిసరాల పరిశుభ్రత పై పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాలలో పి ఆర్ ఏ ఈ వెంకట్రాముడు, వెలుగు ఏపిఎం కల్పలత, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామైక్య సంఘాల సభ్యులు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం లో ఉర్దూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రణాళిక ప్రకారం ఉర్దూ భాష ను అభివృద్ధి పరుస్తా

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్**

**నంద్యాల సెప్టెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల .... జొయ ఉర్దూ కొచింగ్ డైరెక్టర్ సి అబ్దుల్ సత్తార్ ఆధ్వర్యంలో సాయి బాబా నగర్ లో గల కూబ్ర షాది ఖానా లో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రచురితమైన టేట్ - 2024 ఉర్దూ మెటీరియల్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అనంతరం ఫరూక్ గారి చేతుల మీదుగా టేట్ - 2024 ఉర్దూ మెటీరియల్ ను ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఖాళీ గా ఉన్న ఉర్దూ పోస్టుల భర్తీకి ప్రత్యేక ఉర్దూ డి. ఎస్. సి జరుపుట కు, సమగ్ర శిక్ష సపోర్టెడ్ అరబిక్ మద్రసలల లొ, 2017 లో అప్గరెడ్ ఆయన ప్రాధమికున్నత ఉర్దూ పాఠశాలల లో విద్యావాలీంటర్ల ను నియమించటకు, ప్రభుత్వ జూనియర్ ఉర్దూ కాలేజీ లో గెస్ట్ ఫ్యాకల్టీ హనొరొరియం ( జీతాలు) పెంచుట కు 23 వ తేది ముఖ్యమంత్రి తొ జరిగే సమావేశంలో చర్చించి పలు ఉర్దూ సమస్యల ను పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. నంద్యాల జిల్లా లో మైనారిటీ విద్యార్థుల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పక్కనే ఉన్న జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అభివృద్ధి ఆఫిసర్ సబిహ గారిని ఆదేశించారు.. ఉర్దూ టేట్ - 2024 ఉచిత మెటీరియల్ మాదిరిగా తెలుగు మాధ్యమం లో టేట్ - 2024 మెటీరియల్ ను మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పంపిణీ చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.. నంద్యాల జిల్లా లో జొయ ఉర్దూ కొచింగ్ ఆధ్వర్యంలో ఉర్దూ విద్యార్థులకు దిశ నిర్దారణ చేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా ఉర్దూ పాఠశాలల బలోపేతం చేసేందుకు, ఉర్దూ భాష అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న సి. అబ్దుల్ అజీజ్ ను, జొయ ఉర్దూ కొచింగ్ ఉపాధ్యాయు బృందానికి అభినందించారు.




తదనంతరం జొయ ఉర్దూ కొచింగ్ తరుపున మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జ్ఞాపిక అందచేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , డి. ఎమ్. డెబ్లీయు, సబిహ పర్వీన్, అయమ్మా, ఉల్మా సంఘం అధ్యక్షులు హాఫీజ్ అంజద్ భాష సిద్దీఖి, సమగ్ర సమగ్ర శిక్ష రాష్ట్ర ఉర్దూ కొ. ఆర్డినెటర్ అబ్దుల్ గని, ఉర్దూ డి. ఐ, హస్మొద్దీన్, జొయ ఉర్దూ కొచింగ్ అసోసియేట్ ప్రెసిడెంట్ సి. ఫజలుర్ రెహమాన్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, షమీమ్ బాను, అంజద్ షరీఫ్, నాయకులు ఎన్. ఎమ్. డి. ఇబ్రహీం, షబానా పర్వీన్, ఇలియాస్ పెద్ద సంఖ్యలో ఉర్దూ విద్యార్థులు పాల్గొన్నారు.

# 100 రోజుల అద్భుత పాలన: గన్నే ప్రసాద్

**వన్‌టౌన్, సెప్టెంబరు 21:** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో 100 రోజుల్లో అనేక అద్భుతాలు చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్(అన్న) అన్నారు. ఆటోనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. గన్నే ప్రసాద్‌తో పాటు టీడీపీ నాయకులు సింహాద్రి కన కాచారి, మాజీ కార్పొరేటర్ నరసింహచౌదరి తదితరులు కేక్ కట్ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో అప్పులు పాలైన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారని గన్నే ప్రసాద్ అన్నారు. చెన్నుపాటి ఉషారాణి, గొల్లపూడి నాగేశ్వరరావు, గరిమెళ్ల నరేంద్ర, పొన్నం రవికుమార్, కోడూరు ఆంజనేయ వాసు, పామర్తి కిషోర్‌బాబు, భక్తుల దుర్గారావు, దేవరపల్లి ఆంజనేయులు, అబిద్ హుస్సేన్, జాస్తి సురేష్, యార్ల గడ్డ రమేష్, సజ్జా రవి పాల్గొన్నారు.



## కర్నూల్ జిల్లా జడ్జి ఆకస్మికంగా తనఖీ.

### సూపరిండెంట్ మల్లయ్యను అభినందించిన జిల్లా జడ్జి కబర్ది



**నందికొట్కూరు ,సెప్టెంబర్ 21,(రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు పట్టణ ఉపకారాగారాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్జి జి. కబర్ది శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపకారాగారంలో పరిసరాలను,ఖైదీల గదులను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న భోజన వసతి, ఆరోగ్యంపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందరికి న్యాయవాదులు ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా లేకపోతే ఉచిత న్యాయ సహాయకులు నుండి సహాయం పొందడం గురించి ఖైదీలకు వివరించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఉపకారాగరంలో ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపకారాగరంలో పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సూపరిండెంట్ మల్లయ్యను జిల్లా జడ్జి జి కబర్ది అభినందించారు. జిల్లా జడ్జితో పాటు డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి, నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి వి దివ్య,

ఉపకారాగరం హెడ్ వార్డర్ రామచంద్రా రెడ్డి , జైలు వార్డర్ జహురల్లా, శంకర్ లు ఉన్నారు.






**వెలుగోడు సెప్టెంబర్ 21 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయ మని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శనివారం బోయరేవుల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ పెద్ద స్వామన్న అధ్యక్షతన నిర్వహించారు. 100 రోజుల్లో ఉమ్మడి మ్యానిఫెస్టోలు తెలిపిన విధంగా వృద్ధాప్య వితంతు పెన్షన్లు రూ.4వేలకు , వికలాంగులకు 6000 రూపాయలకు పెంపు ,మెగా డీఎస్సీ, గ్రామీణ అభివృద్ధికి పంచాయతీకి నిధులు, అన్నక్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసినట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. జగన్ పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలన గాలికి వదిలేసి, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర సంపద సర్వనాశనం చేసి ఏ శాఖలోనూ ఒక్క రూపాయి నిధులు లేకుండా దోచేసి సంక్షోభంలోకి నెట్టేశారని ఆయన అన్నారు, అలాంటి సంక్షోభ సమయంలో . రాష్ట్ర ప్రజలు నమ్మకంతో ఎన్డీయే కూటమిని గెలిపించారని, ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి అని అన్నారు. పంచభూతాలను దోచేయడమే కాకుండా కలియుగ ప్రత్యక్ష దైవం

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం


తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో జంతు కొవ్వు పదార్థాలు కలిసిన కల్తీ నెయ్యిని వాడి శ్రీవారి సొమ్మును దోచేయడంతో పాటు కోట్లాది హిందువుల మనోభావాలను నాటి వైసిపి ప్రభుత్వం దెబ్బతిసిందని అన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. బోయరేవుల గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేశామని, అలాగే ఇంటింటికీ త్రాగునీరు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి స్థలం, పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. అంతకు ముందు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమానుల్లా నాయకులు అన్నారపు శేషి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి , నడిపి సోమన్న, జి కృష్ణారెడ్డి. జి ఆంజనేయులు, అమర్ ,గజ్జల శేఖర్, జి వెంకటేశ్వర్లు ,రాజు, గోపాల్, రామాంజి, ఈ దర్గయ్య, బిల్లా రాజశేఖర్, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వ ధ్యేయం ..**
**ఎమ్మెల్యే బుడ్డా .**
**సంక్షోభం లోనూ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత.**
**టిడిపి .హయంలోనే గ్రామాభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమం.**
**జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం.**
**వైకాపా పాలనలో తిరుమల శ్రీవారి ప్రసాదం అపవిత్రం.**



## మంత్రికి 20,00,000 చెక్కును అందజేసిన కర్నూల్ మిల్క్ యూనియన్

### (విజయ పాల డైరీ)




**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబరు 21, రిపబ్లిక్ న్యూస్. :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి పిలుపుమేరకు కర్నూల్ మిల్క్ యూనియన్ (విజయ పాల డైరీ) తరపున చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి , బోర్డు డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి , రఘు స్వామి రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ జి ప్రదీప్ కుమార్ , ఇతర డైరెక్టర్లు సిరివెళ్ల సుబ్బరాయుడు , యు రమణ , ఆడిటర్ ఎస్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 20 లక్షల రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి అందజేశారు ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 20,00,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , కొట్టాల శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సంక్షోభంలో సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.

### ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సెప్టెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. “ఇది మంచి ప్రభుత్వం” 2వ రోజు కార్యక్రమం నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందర ప్రారంభించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు గారు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత “ఇది మంచి ప్రభుత్వం” అని అనిపించు కుంటుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అవ్వ తాతలకు పెన్షన్ 4000 వేలు అందించడం, దివ్యాంగులకు 6000 ఇవ్వడం, నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పై సంతకం చేయడం, అనుకోకుండా వచ్చిన వరదలు విజయవాడలో ముంచెత్తడంతో చంద్రబాబు నాయుడు ఆప్తుడుల నిలిచి సహాయ సహకారాలు అందించి విజయం సాధించారని బాధితులను గట్టున వేశాడని కొనియాడారు. తీవ్ర విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో సఫలీకృతమయ్యారని మునిగిన ఇంటికి 25,000వేలు తక్షణ సహాయం అందించి వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడులా నిలిచారని కొనియాడారు. నెల నెలా ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు జమ చేయడం, అమ్మలాగా లక్షల మందికి అన్నా క్యాంటీన్ ద్వారా ఆకలి తీర్చడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, దౌర్జన్యాలు అరాచకాలకు నిలువరించి శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి రహిత సమాజ స్థాపన, భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , ఎండిఓ నాగ అనసూయ , డిఏఓ మురళీధర్ , ఎమ్మార్వో షేక్ మొహిద్దిన్ , ఎంఈఓ కరిముల్లా , ఎంఈఓ సురేంద్రనాథ్ , ఏవో స్వప్నిక రెడ్డి , వెటర్నరీ ఆఫీసర్ ఉమా రెడ్డి మరియు గోస్పాడు మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే...

### 5 ఎంబీబీఎస్ సీట్లు సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం..

**రుద్రవరం, రిపబ్లిక్ న్యూస్** పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు నిరూపించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు.

రుద్రవరం ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించిన 5 గురు విద్యార్థులు నీటిలో స్టేట్ ర్యాంకు సాధించి మెడికల్ సీట్లు పొందారు. 5 మెడికల్ సీట్లు సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం శనివారం ఘనంగా సన్మానించారు.

రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో విద్యనిభ్యసించిన పూర్వ విద్యార్థులు నీటిలో అర్హత సాధించి ఎంబిబిఎస్ సీట్లు పొందడం తమకు గర్వంగా ఉందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు.

రుద్రవరం గ్రామానికి చెందిన జజ్జారి బిందూ, ఛాయా దేవి,లోకేష్ పూజిత, శరత్ అనే ఐదుగురు విద్యార్థులు నీటిలో అర్హత సాధించి ఎంబిబిఎస్ సీట్లు పొందారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఈ ఐదుగురు విద్యార్థులు కడప జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్లు పొందారని ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులందరు శనివారం వారిని అభినందించి, ఘనంగా సత్కరించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి మంచి స్థాయి కి ఎదిగి దేశానికి ,మన రాష్ట్రానికి,గ్రామానికి సేవ చేయాలి అని అన్నారు. ఈ 5 గురు మన పాఠశాల లో ఉన్న 600 మందికి స్ఫూర్తి అని అన్నారు. ఇష్టపడి కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే అని అన్నారు అందుకు ఈ అయిదుగురు విద్యార్థులు నిదర్శనమని అన్నారు. రుద్రవరం మండలం నుంచి 5 గురు విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించడం ఎంతో అభినందనీయమని అన్నారు మీరు మండలానికి మాత్రమే కాదు, మనందరికీ ఆదర్శమే. మన పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వరుకు చదివి మంచి మార్కులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారని తెలిపారు.అదే బాటలో,అదే విధంగా ఇప్పుడు ఉన్న విద్యార్థులందరూ బాగా చదివి, మన మండలానికి మన స్కూలుకి మంచి పేరు తేవాలని ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు. ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ కొనియాడారు.



## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

**గోస్పాడు సెప్టెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మంత్రివర్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాలను విస్మరించారని గోడ పైకప్పు పెచ్చులూడి కింద పడుతుంటే అప్పటి ఈ సమస్యను పరిష్కరించమంటే తమ అధికారాలు ఎవరు పరిష్కరించలేదని తమ దృష్టికి రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేసి విషయాలు తెలుసుకోవడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు . అనంతరం అక్కడి అధికారులకు వెంటనే మరమ్మత్తులకు కావాల్సిన ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరడం జరిగింది ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . అనంతరం అక్కడ విద్యార్థినిలతో బోధన ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు అలాగే అక్కడ భోజనం ఏ విధంగా పెడుతున్నారు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ప్రిన్సిపల్ మానస మరియు లెక్చరర్లు , అధికారులు పాల్గొన్నారు



**మహానంది సెప్టెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):.** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలు అయ్యాయి. . శనివారం రాత్రి మహానంది నుండి నంద్యాలకు మోటార్ సైకిల్ పై గోటికారి వెంకటరమణ తన భార్యకు అనారోగ్య రీత్యా చికిత్స పొందుతుందన్న కారణంగా ఒక వైద్యశాలలో చికిత్స పొందుతున్న కారణం చేత పోతుండగా నంద్యాల వైపు నుండి ఒక మోటార్ సైకిల్ ఎదురుగా వచ్చి ఢీకొనడంతో గాయాలైనట్లు తెలుస్తుంది. చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఒక వైద్యశాలకు తరలించినట్లు సమాచారం

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు.



## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

### విద్యార్థుల సమస్యలపై సీఎం స్పందించాలి: ఏఐఎస్ఎఫ్

**ధర్నాచౌక్, సెప్టెంబరు 21:** “రాష్ట్రవాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, కస్తూర్బా హాస్టళ్లలో విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి. సమస్యలపై సీఎం చంద్రబాబు స్పందించాలి.” అని ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి డిమాండ్ చేశా రు. ధర్నాచౌక్‌లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేశారు. “ఆరు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 1500 వార్డెన్, కుక్, కామా టి, వాచ్‌మెన్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలి. శిథిలావస్థకు చేరిన వసతిగృహాల మరమ్మతులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. బాలికల రక్ష ణకు ప్రతీ హాస్టల్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.2500లకు పెంచాలి. వచ్చే బడ్జెట్‌లో సాం ఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలి. విద్యార్థులకు న్యాయం చేయకుంటే భారీగా విద్యార్థులను సమీకరించి పోరా టాన్ని ఉధృతం చేస్తాం.”అని నాయకులు హెచ్చరించారు. న్యాయవాది చల సాని అజయ్‌కుమార్ దీక్షను ప్రారంభించారు. ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఐఏఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, నాజర్ జి, సహాయ కార్యదర్శులు మస్తా న్‌షరీఫ్, షాబీర్ బాషా, రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నడి సెంటర్లలో బిక్షం ఎత్తుకుంటున్న బాల్యం

## కథనానికి జిల్లా కలెక్టర్ స్పందన









**తనిఖీలతో బెంబేలెత్తుతున్న దుకాణం యజమానులు.**

**బిచ్చం ఎత్తుకుంటున్న పిల్లలు, బాల కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం-డిసిపిఓ స్వప్న**


**నంద్యాల అర్బన్, సెప్టెంబర్ 21, రిపబ్లిక్ న్యూస్ :** ప్రజా రిపబ్లిక్ పత్రిక నందు నడి సెంటర్లలో బాల్యం కథనం పై స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాల కార్మికుల నివారణ కార్యాలయం అధికారులు విద్యావతి, మురళీకృష్ణ, సమీర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు డి సి పి ఓ స్వప్న ప్రియదర్శిని, ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త రఘురామిరెడ్డి పోలీసులతో కలిసి పట్టణంలో పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో చిన్నారులతో బిక్షమెత్తిస్తున్న ఆయా సంరక్షకులను హెచ్చరిక ఇచ్చి వారి అడ్రస్సులు ఫోన్ నెంబర్లు తీసుకొని పంపించారు. మరొకసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఆయా సంరక్షకులపై కేసు నమోదు చేస్తామని పోలీసులు వారిపై కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించి చిన్నారులను సంరక్షక కేంద్రాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తరలిస్తున్నామని అధికారులు తెలిపారు. బాల కార్మికుల పనిచేస్తున్న దుకాణాల యాజమానులకు జరిమానాలు విధించారు. శనివారం సాయంత్రం బాల కార్మిక నివారణ, బిక్షం ఎత్తుకుంటున్న బాలలు, బాల్య వివాహాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని తెలిపారు. గత నెలలో నంద్యాలలో వేరే రాష్ట్రం నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన ముగ్గురు మైనర్ల బాలికలను రక్షించి వారి ఇంటికి క్షేమంగా చేర్చడం జరిగింది, ఆటోనగర్ పరిసరాలలో గాంధీజీ వేషధారణలో భిక్షం ఎత్తుకుంటున్న పిల్లవాడిని తల్లిదండ్రులతో మాట్లాడి స్కూల్లో చేర్పించి ఎప్పటికప్పుడు పిల్లవాడి సమాచారం తీసుకుంటూ అతనిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. బాధిత చిన్నారులపై ఆయా పాఠశాలలో ఆయా సచివాలయాలతో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూ ప్రతి ఒక్క చిన్నారి బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల అంగన్వాడీలు పాఠశాలలలో విద్యార్థుల డ్రాప్ అవుట్లను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు అందించాలి ఈ సమాచారంతో ఆయా ప్రాంతాలలో విద్యార్థులను మేము కలిసి వారిని పాఠశాలకు పంపే విధంగా కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త రఘురాం రెడ్డి మాట్లాడుతూ లేబర్ ఆఫీసర్లకు స్త్రీ శిశు సంక్షేమ అధికారులకు తనిఖీలలో దొరికిన బాధితులను, చిన్నారులను ఆయా సంబంధిత ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా వారి నివాసాలను గుర్తించి తల్లిదండ్రులకు సంరక్షకులకు కౌన్సిలింగ్ ఇచ్చి చిన్నారుల ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాము అని అన్నారు.

బిక్షాటానా చేస్తున్న పిల్లలను విచారిస్తున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాల కార్మికులను పని చేస్తున్న తనిఖీ చేస్తున్న అధికారులు, గాంధీజీ వేశధారణలో ఉన్న బాలుడుని శరీరం పై ఉన్న కెమికల్ శుభ్రం చేస్తున్న అధికారులు

# నీళ్ల మంటలు!

సింధు నదీజలాల ఒప్పందాన్ని సవరించుకుందామంటూ ఇటీవల భారతదేశం ఇచ్చిన నోటీసుకు పాకిస్థాన్ తనదైన ధోరణిలో స్పందించింది. ఆరుదశాబ్దాలనాటి ఆ ఒప్పందాన్ని సమీక్షించి, సవరించుకోవాలని భారత ప్రభుత్వం గత ఏడాది కూడా పాకిస్థాన్‌ను డిమాండ్ చేసింది. అప్పట్లో తీవ్రంగా స్పందించిన పాకిస్థాన్ ఈ మారు మాత్రం కాస్తంత తగ్గింది. పాకిస్థాన్ ఈ ఒప్పందాన్ని ఎంతో గౌరవిస్తుందని, భారత్ కూడా అలాగే భావిస్తూ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హితవుచెప్పింది. తొమ్మిదేళ్ళ సుదీర్ఘచర్చల అనంతరం 1960లో నెహ్రూ అయూబ్‌ఖాన్ సంతకాలు చేసిన ఈ ఒప్పందంలో పటిష్టమైన నిబంధనలు, పలుదశల వివాద పరిష్కారమార్గాలు ఉన్నందునే అది ఇప్పటికీ బలంగా నిలబడింది. ప్రపంచవ్యాప్తంగా చాలా నదీజలాల పంపకాలకు ఇది ఆదర్శమని కూడా అంటారు. మరీముఖ్యంగా, భారత్%–%పాకిస్థాన్ మధ్య ఇన్ని దశాబ్దాలుగా వీసమెత్తు సయోధ్య లేకున్నా, చివరకు యుద్ధాలు జరిగినా ఈ ఒప్పందం నిలిచింది. అయితే, కిషన్‌గంగ, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో రెండుదేశాల మధ్యా ఉన్న వివాదం ఈ ఒప్పందాన్ని ప్రమాదంలో పడవేసేట్టు కనిపిస్తోంది.

పరిస్థితులు, అవసరాలు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ఒప్పందాన్ని తిరగరాసుకోవాలని భారత్ వాదిస్తూ, పెరిగిన జనాభా, క్లీన్ ఎనర్జీ, పర్యావరణ మార్పులు, ఉగ్రవాదం తదితర కారణాలను భారత్ ప్రస్తావించింది. నోటీసులు ఇవ్వడానికి ఇవన్నీ సముచిత కారణాలేనన్నది అటుంచితే, సరిహద్దు ఉగ్రవాదం హెచ్చినప్పుడో, కశ్మీర్‌తో అవసరాలు పెరిగినప్పుడో ఈ ఒప్పందాన్ని భారత్ తరచుగా పాకిస్థాన్‌కు గుర్తుచేస్తూ ఉంటుంది. గత ఏడాది ఇచ్చిన నోటీసుకు ఇప్పటిది కొనసాగింపు మాత్రమేనని, ఈ రెండు జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో పాకిస్థాన్ ఒత్తిడికి లొంగకూడదన్న పట్టుదలతోనే భారత్ ఈ విధంగా వ్యవహరిస్తున్నదని అంటారు. సింధునదీ జలాల ఒప్పందంలో భాగంగా సింధు, జీలం, చీనాబ్ నదులు పాకిస్థాన్‌కు దక్కాయి. రావి, బియాస్, సట్లెజ్ భారతదేశానికి వచ్చాయి. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిగా కుదిరిన ఈ ఒప్పందం సజావుగా అమలుజరగడానికి సింధు శాశ్వత కమిషన్ ఏర్పాటైంది, రెండు దేశాలనుంచి అందులో కమిషనర్లు ఉన్నారు. చీనాబ్, జీలం నదులమీద జమ్మూకశ్మీర్‌లో ఈ జల విద్యుత్ ప్రాజెక్టుల అంశాన్ని ద్వైపాక్షిక చర్చలతో పరిష్కరించుకోవచ్చునన్నది భారత్ వాదన. కానీ, తనవాటా నదులమీద వీటి నిర్మాణంపై పాకిస్థాన్ దశాబ్దంన్నరకాలంగా రచ్చచేస్తున్నది. భారత్ స్వేచ్ఛగా ఉపయోగించుకోగలిగే జలాల పరిధిలోనే ఈ ప్రాజెక్టులు ఉన్నా, ఆ జలాలను విద్యుత్ వినియోగానికి తప్ప భారత్ ఇతరత్రా వినియోగించుకోకున్నా, ప్రవాహాలకు ఆటంకం కాకున్నా ఈ ప్రాజెక్టులను పాకిస్థాన్ వ్యతిరేకిస్తోంది. నిజానికి హేగ్ ఆర్బిట్రేషన్‌కోర్టు అనుమతించిన మేరకే జీలం నదిమీద కిషన్‌గంగ ప్రాజెక్టు పూర్తయింది. చీనాబ్ మీద రాటిల్ మాత్రం పూర్తికాని స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో, సింధునదీ జలాల ఒప్పందంలో భాగంగా వివాద పరిష్కారానికి తటస్థ నిపుణుడిని నియమించవలసిందిగా పాకిస్థాన్



ప్రపంచబ్యాంకును 2015లో కోరింది. అది జరిగిన మరుసటి ఏడాది పాకిస్థాన్ ఆ ప్రతిపాదన ఉపసంహరించుకొని, హేగ్ ఆర్బిట్రేషన్ కోర్టునుంచి న్యాయం కావాలన్నది. ఇందుకు కూడా ప్రపంచబ్యాంకు తలూపడంతో భారత్‌కు ఆగ్రహం కలిగింది. అంతవరకూ తటస్థ నిపుణుడికి సహకరించిన భారతదేశం హేగ్ ఆర్బిట్రేషన్ కోర్టు విచారణకు మాత్రం గైర్హాజరైంది. తనకు దక్కాల్సిన నీటిని ఈ రెండు ప్రాజెక్టులు అడ్డుకుంటున్నాయన్న పాకిస్థాన్ ఆరోపణకు తగిన ఆధారాలు లేవని భారతదేశం అంటోంది. పాక్ ఒత్తిడికి లొంగి ప్రపంచబ్యాంకు ఏకకాలంలో రెండు సమాంతర ప్రక్రియలకు అనుమతించడం సరికాదనీ, భిన్నమైన తీర్పులతో మరింత గందరగోళం ఏర్పడుతుందనీ భారత్ వాదన. వివాద పరిష్కారానికి తనకు అర్హత ఉన్నదని హేగ్ కోర్టు ఇటీవల చెప్పినప్పటికీ, ముందుగా తటస్థ నిపుణుడే అమీతుమీ తేల్చాలని భారత్ వాదన. హేగ్ కోర్టు తీర్పును అడ్డుకోవడానికే సింధునదీజలాల ఒప్పందాన్ని తిరగదోడాలన్న ప్రతిపాదన భారత్ తెస్తోందని పాకిస్థాన్ ఆరోపణ. 850 మెగావాట్ల రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టును రక్షించుకోవడానికి వీలుగా, పాకిస్థాన్ మెడలు వంచేందుకు భారత్ ఈ ప్రతిపాదన చేస్తున్నదని ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు

## వరద బాధితులకు తక్షణ సాయం అందజేయాలి

**హైదరాబాద్:** వరద బాధితులకు తక్షణ సాయం అందజేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, సాయాన్ని పెంచడంతో పాటు, బాధితులందరికీ తక్షణమే ఆ సాయం అందేలా చూడాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లేఖ రాశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయని చెప్పారు. ఖమ్మం, భద్రాచలం, మహబూబాబాద్, సూర్యాపేట, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో వరద ఉధృతి బీభత్సాన్ని సృష్టించిందని అన్నారు. కాలనీలు పూర్తిగా వరద నీటితో నిండిపోగా, జనజీవనం స్తంభించిపోయిందని తెలిపారు. ఎంతో మంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారని హరీశ్ రావు చెప్పారు.

అధికారిక లెక్కల ప్రకారమే, 33 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రూ.5,438 వేల కోట్ల ఆస్తి నష్టం, 4.25 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించిందని అన్నారు. ఇంకా లెక్కకు రాని మరణాలు ఆస్తి, పంట నష్టం చాలా ఉంటుందని... ఇది అత్యంత బాధాకరమన్నారు. ఇది అందరి మనస్సులను కలిచివేసిన విషాదమని చెప్పారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా బురదతో నిండిన ఇళ్లు, ఇసుక మేటలు వేసిన పొలాలు, కొట్టుకుపోయిన రోడ్లు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన విషాదాలు, బాధితుల విలాపాలే కనిపిస్తున్నాయని చెప్పారు. ఎవరిని పలకరించినా హృదయాన్ని కదిలించే కన్నీటి గాథలే కనిపిస్తున్నాయన్నారు. కడగండ్ల పాలైన తమకు ప్రభుత్వం వైపు నుంచి కనీస ఓదార్పు కూడా కరువైందని, ఆపద సమయంలో తమను ప్రభుత్వం ఆదుకోలేదనే ఆగ్రహం వరద బాధితుల్లో ఉందని హరీష్‌రావు తెలిపారు.

**విపత్తు నిర్వహణలో వైఫల్యం**

ఇలాంటి విపత్కర పరిస్థితిలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. పాలకులు అండగా ఉన్నారనే ధీమాను ప్రజలకు కల్పించాలని కోరారు. కానీ, ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పడానికి చింతిస్తున్నానని అన్నారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరించినప్పటికీ విపత్తును ఎదుర్కొనే సన్నాహక చర్యలు తీసుకోవడంలో, ప్రజలను అప్రమత్తం చేయడంలో వైఫల్యం చెందారని అన్నారు. ముంపు ప్రదేశాలను గుర్తించి ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో వైఫల్యం, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడంలో వైఫల్యం, బాధితులను గుర్తించడంలో పైఫల్యం, ఓదార్చడంలో వైఫల్యం, సాయం అందించడంలో వైఫల్యం చెందారన్నారు. మొత్తంగా విపత్తు నిర్వహణ, నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఇన్ని రోజుల తర్వాత కూడా వరద మిగిల్చిన బురదను తొలగించే ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదంటే ప్రభుత్వ వైఫల్యాన్ని అంచనా వేయొచ్చని అన్నారు.

అధికార పార్టీ నుంచి 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మంలో వరదల్లో చిక్కుకున్న 9 మందిని కాపాడే నాయకుడే కరువయ్యారని ఆరోపించారు. చివరికి ఒక హెలికాప్టర్ కూడా దిక్కు లేని దీన రాష్ట్రంగా తెలంగాణను మార్చారని అన్నారు. వరదలో చిక్కుకున్న వారిని కాపాడటంలో ఒక జేసీబీ డ్రైవర్ చేయగలిగిన పనిని యావత్ ప్రభుత్వ యంత్రాంగం చేయలేకపోయిందంటే ఇంతకు మించిన చేతకాని తనం ఉంటుందా? అని ప్రశ్నించారు. వరద తాకిడికి గురైన ప్రాంతాలను, కాలనీలను సంపూర్ణంగా పర్యటించడానికి మీకు ఓపిక లేక పోయిందని తెలిపారు. విషాద పర్యటనలో సైతం చిరునవ్వులు చిందిస్తూ చేతులూపుతూ ప్రచార పర్యటన చేసిన విధానం చూసి ప్రజలు విస్తుపోయారని తెలియచేయడానికి చింతిస్తున్నానని అన్నారు. వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం అన్ని దశల్లో విఫలమైందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని... ఇది కోతల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా తేలిపోయిందని చెప్పారు. అందుకే బాధితుల్లో ఎవరిని పలకరించినా ఈ ప్రభుత్వంపై ఆక్రోశం, ఆగ్రహమే కనిపిస్తున్నాయని అన్నారు.

**తూతూ మంత్రంగా ప్రభుత్వ సాయం**

"విపత్తు వేళ మీ నిర్లక్ష్యానికి తోడుగా, నష్టపరిహారం విషయంలో మీ అసమంజస వైఖరి ప్రజలను మరింత ఆగ్రహానికి, ఆవేదనకు గురి చేస్తోంది. ముఖ్యమంత్రి తక్షణ సాయం కింద ముందు రూ. 10 వేల నష్టపరిహారం ఇస్తామన్నారు. ఆ తర్వాత నష్ట స్థాయిని బట్టి తగిన సాయం చేస్తామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు ఇచ్చే సాయాన్ని మరో రూ. 6,500 కలిపి మొత్తం రూ.16,500లకు పరిమితం చేశారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కొట్టుకుపోయి, చెడిపోయి కట్టుబట్టలతో మిగిలిన వారికి రూ.16,500 సహాయం ఏ మూలకు వస్తాయి. ఇండ్లు కూలిన పేద వారికి రూ.18వేల సహాయం చేస్తే ఎలా సరిపోతాయి? ఒక్క ఖమ్మం జిల్లాలోనే 15,096 మంది వరద బాధితులకు రూ. 16,500 సహాయం అందించేటందుకు గుర్తిస్తే, రూ. 18వేల సహాయం అందించేటందుకు కేవలం 146 మంది మాత్రమే గుర్తించడంలో మీ ఆంతర్యం ఏమిటి? రుణమాఫీలో లబ్ధిదారులను కుదించినట్లుగానే, వరద బాధితుల సంఖ్యను కూడా కుదించేందుకు మీరు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకోటి ఉండదు. చిన్న చిన్న వ్యాపారస్తులు నిల్వ చేసుకున్న సరుకులు కూడా వరద పాలై పోయి పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయి, జీవితమే అగమ్యగోచరమైన స్థితిని ఎదుర్కొంటున్నారు. వారికి మీరిచ్చే కొద్ది పాటి సాయంతో ఉపశమనం కలగదు" అని హరీష్‌రావు తెలిపారు.

**పంట మునిగిన వారికి అందని సాయం**

"పంట మునిగిన వారికి ఒక్క రూపాయి విడుదల చేయలేదు. పంట నష్టం జరిగిన రైతన్నకు ఎకరాకు మీరిచ్చే రూ. 10 వేల సాయం ఏ మూలకు సరిపోతుంది. రేవంత్ రెడ్డి గారూ.. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీ నోటితోనే పంట నష్టానికి ఆర్థిక సాయంగా ఎకరాకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరి ఇప్పుడు అధికారంలో మీరే ఉన్నరు. ఎందుకు నష్టపరిహారాన్ని పది వేలకు కుదించారు. వరద బాధితులకు చేసే సహాయం దగ్గర కూడా మీరు మాట మార్చడమేనా? ఇది మీ మోసపూరిత వైఖరి కాదా? నామమాత్రంగా సహాయం చేసి చేతులు దులుపుకుందామనుకుంటున్న మీ బాధ్యతారాహిత్యాన్ని చూసి వరద బాధితులు లబోదిబోమంటున్నారు" అని హరీష్‌రావు పేర్కొన్నరు.

**అందని ద్రాక్షగా ప్రభుత్వ సాయం**

వరద ప్రభావం తగ్గి 20 రోజులు గడిచినా ప్రభుత్వం ఇస్తానని పరిహారం



అందక బాధితులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని కుటుంబాలకు సాయం అందని ద్రాక్షగానే మిగిలిపోయిందన్నారు. సర్వే సమయంలో ఇళ్ల వద్ద బాధితులు లేకపోవడం, బ్యాంకు ఖాతా పుస్తకాలు సమర్పించకపోవడం, ఇళ్లు మునిగిన ఫొటోలు లేకపోవడం, ఇతర సాంకేతిక అంశాలు కారణాలుగా చూపుతూ పరిహారం జమచేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. తమకు పరిహారం అందించాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అద్దె ఇళ్లలో నివాసం ఉండి, వరద వల్ల నష్టపోయిన వారి వివరాలు నమోదు చేయకపోవడంతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వరద వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉందని హరీష్‌రావు పేర్కొన్నారు.

**బాధ్యతగా వ్యవహరించండి, సాయం తక్షణం అందించాలి**

ఈ విపత్తు వేళనైనా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసి అధికారంలోకి తెచ్చిన ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని కోరారు. బాధితులకు నిజమైన ఉపశమనం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి వీలుగా సరిపోయే సహాయాన్ని చేయాలన్నారు. మీడియా మేనేజ్మెంట్ విడనాడి డిజాస్టర్ మేనేజ్మెంట్ మీద దృష్టి కేంద్రీకరించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలకు తగ్గకుండా సహాయం చేయాలని, ఇళ్లు కూలిపోయి ఇంట్లో సామాన్లు నష్టపోయిన వారికి రూ. 2 లక్షల సహాయం అందించాలన్నారు, పూర్తిగా ఇళ్లు కొట్టుకుపోయిన వారికి రూ. 10లక్షల సహాయం చేయాలన్నారు. పంట నష్టం కింద ఎకరాకు గతంలో డిమాండ్ చేసినట్లుగానే 25వేల రూపాయల సహాయం అందించాలని కోరారు. పశువులు నష్టపోయిన వారికి లక్షకు తగ్గకుండా సహాయం చేయాలని అడిగారు. చిన్న వ్యాపారస్తులకు రూ.5లక్షల నష్టపరిహారంతో పాటు వడ్డీ లేకుండా రుణాలు అందించాలి" అని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ఆదివాసీల బంద్ ప్రశాంతం

**బెల్లంపల్లి, సెప్టెంబరు 21:** ఆదివాసీ మహిళపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆది వాసీ సంఘాల బంద్ ప్రశాంతంగా జరిగింది. శని వారం ఆదివాసీ సంఘాల నాయకులు కాంటా చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మద్ద తు తెలిపారు. ఆదివాసీ మహిళకు అన్యాయం జరిగితే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. నిందితుడిని ఉరితీయాలని, బాధిత మహిళకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గోపాల్, భీమయ్య, రాజేష్, శ్రీహరి, రాజనర్సు, బాపు, ప్రతాప్, రాజనర్సు, మల్లేశ్వరి, విజయ పాల్గొన్నారు.

**కాసిపేట:** గిరిజన మహిళపై అత్యాచారయత్నం, దాడి చేసిన నిందితుడికి ఉరి శిక్ష వేయాలని ఆదివాసీ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బంద్ సంద ర్భంగా దుకాణాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలను మూసివేశారు. కొండాపూర్ యాప ప్రాంతం నిర్మాను ష్యంగా మారింది. ఆదివాసీ గిరిజన నాయకులు తహ సీల్దార్ భోజన్నకు వినతిపత్రం అందించారు. ఆడె జం గు, పెంద్రం హన్మంతు, ఆత్రం జంగు, వెంకటేష్, కుర్సెంగ తిరుపతి, కనకరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

**చెన్నూరు:** జైనూరులో ఆదివాసీ మహిళపై అత్యా చారయత్నం, దాడి ఘటనకు నిరసనగా ఆదివాసీ సంఘాల బంద్ సంపూర్ణంగా జరిగింది. కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ, తుడుం దెబ్బ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**భీమారం:** ఆదివాసీ మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితున్ని ఉరి తీయాలని ఆదివాసీ నాయ కులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో దుకాణాలను మూసివేయించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందిం చారు. మల్లేష్, సమ్మయ్య, బాపు, బాపురావు, కొండయ్య, భరత్, రాజేందర్ పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com